
# అపార్థం

అడల్ట్స్ ఓన్లీ!

గదినిండా మత్తెక్కించే అగరొత్తుల పరిమళం, మల్లెజాజిపూల మధుర సువాసనలు మనసును ఆహ్లాద పరచి, మరో లోకానికి తీసుకుపోతుంటే, వలచి వరించిన వధువు ఆగమనం కోసం తమకంతో నిరీక్షిస్తున్నాడు శశికాంత్.

ఒక్కసారిగా వేయి వెన్నెలలు కనులు మిరుమిట్లు గొల్పగా పాలగ్లాసుతో మెరుపులా ప్రత్యక్షమయింది అపర్ణ.

శశికాంత్ కళ్ళార్పకుండా ఆమె అద్వితీయ సౌందర్యాన్ని అవలోకిస్తూ అనిర్వచనీయమైన ఆనందాన్ని పొందుతూ తనను తాను మరచి పోయాడు.



చూపరులు కళ్లు మరల్చుకోలేని అద్భుత లావణ్యవతి అపర్ణ. బంగారువర్ణ శరీరఛాయ, నఖశిఖ పర్యంతం ఎక్కడ వుండాల్సిన ఒంపుసొంపులు అక్కడ వుండి తీర్చిదిద్దిన అజంతా శిల్పంలా వుంది. విశాల నయనాలు ఆమె వదనంలో కొట్టొచ్చినట్టు కనిపించే ప్రధానాంశం. నున్నని పాలుకారే చెక్కిళ్లు, సంపెంగను మరపించే నాసిక, తేనెలూరే అధరాలు, కొనతేలిన చుబుకం, సన్నని మెడ దిగువుగా నగ్నంగా వున్న ప్రదేశం, దిగువగా ఎత్తయిన అందాలు, వాటి బరువును మోయలేక సన్నబడిన నడుము, నడుము దిగువ నుండి అమోఘంగా అమరిన జఘన సౌందర్యం- చూస్తున్న శశికాంత్ మనసును మత్తెక్కించాయి.

కలలో లేచి నడుస్తున్న వాడిలా ఆమెను సమీపించాడు అతన్ని చూస్తూనే అదిరిపడిన దానిలా సన్నగా వణికింది. మరో క్షణం ఆలస్యమైతే ఆమె చేతిలోని పాలగ్లాసు నేలమీద పడిపోయి వుండేదే! చటుక్కున గ్లాసు అందుకున్నాడు శశికాంత్.

అపర్ణబేలగా అతని పాదాలను వంగి నమస్కరించి అకస్మాత్తుగా ఏడవటం మొదలెట్టింది.

పాలగ్లాసు టేబిల్ మీద పెట్టి ఆమెను పొదివి పట్టుకుని లేపి, మెల్లగా డబుల్ కాట్ వైపు నడిపించాడు శశికాంత్.

కూచోగానే ఓ అడుగు లోతుకు దిగిపోయిన పరుపుమీద ఆమెను మెల్లగా కూర్చుండజేసి ఆమె చుబుకాన్ని వేలితో సుతారంగా పైకి లేపి మాధుర్యం, మార్దవం నిండిన గొంతుతో అడిగాడు.

''ఏం, నేను రాక్షసుడిలా కనిపిస్తున్నానా? ఎందుకా కన్నీరు?''

అపర్ణ మాట్లాడలేదు. ఆమె శరీరం చిగురాకులా వణుకుతోంది. దుఃఖాన్ని అదిమిపట్టిందనటానికి నిదర్శనంగా ఆమె మెడ నరం అదురుతోంది. పద్మంలాంటి ముఖం వాడినా, ఆమె సౌందర్యాన్ని వర్ఛస్సునిరవంత కూడా తగ్గించలేకపోయింది.

అమాంతం ఆమెను సందిట బంధించి ముద్దులతో ముంచెత్తి వేయాలని, కౌగిట్లో ఆమె అందాన్ని కరగతీసి ఆనంద శిఖరాగ్రాలనందుకోవాలని అతని మనసు ఆరాటపడుతోంది. కాని, ఆమె దీనవదనం, ఆమె అకారణ దుఃఖం అతని కోరిక మీద చన్నీళ్లు కుమ్మరించాయి.

''చెప్పు, ఎందుకీ విషాదం? ఈ సమయంలో మనిద్దరి కోసం మధురక్షణాలు, మల్లెలమంచం, ఏకాంతం ఎదురు చూస్తుంటే, ఈ మౌనమెందుకు? ముందు నాకీ విషయం చెప్పు. ఎందుకేడుస్తున్నావ్? నీకీ పెళ్ళి ఇష్టం లేదా? బలవంతాన, పెద్దలమాట కెదురుచెప్పలేక నా చేత తాళి కట్టించుకున్నావా? ధైర్యంగా చెప్పు!'' అన్నాడు శశికాంత్.

అపర్ణ తల అడ్డంగా తిప్పి, ''ఊహు, అదేం కాదు, పెళ్లి

నా ఇష్టం మీదే జరిగింది. ఎవరి బలవంతం వల్లా కాదు.'' అన్నది.

''అయితే ఎందుకు బాధపడుతున్నావ్? నేను నిన్ను అనాదరణ చేస్తాననిగాని, అన్యాయం చేస్తాననిగాని భయమా? నువ్వు నమ్ముతావో లేదో, నాకు గతంలో ఎలాంటి ఆడ పరిచయాలు లేవు. ఇక ముందు ఉండబోవు. నీ ముందు ప్రపంచంలో ఏ ఆడదీ నాకెక్కువ కాదు. బిలీవ్ మీ..'' అన్నాడు శశికాంత్.

అతని గొంతులో ధ్వనించిన నిజాయితీకి, సిన్సియార్టీకి ఆమె వెంటనే స్పందించింది. ఆమె కళ్ళలో మెరిసిన కాంతిరేఖ అతనికి చాలా చెప్పింది. తనని భర్తగా పొందినందుకు ఆమె బాధపడటం లేదు. పైగా ఇష్టపడే చేసుకుంది. తన కాంప్లిమెంట్‌కి ఆమె చాలా సంతోషించింది.

శశికాంత్ ఆమెని చూస్తూ మౌనంగా వుండలేకపోతున్నాడు.

అతని నరనరాన మధురమైన బాధ జివ్వుమంటోంది. ఆమెని తనలో ఐక్యం చేసుకోమంటోంది అతని పురుష హృదయం.

చటుక్కున ఆమెను దగ్గరగా లాక్కుని సందిట బంధించాడు. వేగంగా ఆమె పెదాల మీద నాలుగు సార్లు చుంబించాడు. ఆమె ఊపిరాడనట్లు గిలగిల్లాడింది. అది సిగ్గుగా, సంకోచంగా భావించాడు. ఆమెను కౌగిట బంధించాడు. అతనిలో ఉద్రేకం కట్టలు తెంచుకుంది.

అయితే అపర్ణలో ఎలాంటి స్పందన లేకపోగా తీవ్రమైన వ్యతిరేకత, అభ్యంతరం కనిపించాయి. తన మీద వాలుతున్న అతన్ని వేగంగా పక్కకు తోసేసి కాళ్ళు దగ్గరగా ముడివేసుకుని కీచుగా అరచింది.

''వద్దు వద్దు. నన్నేం చేయవద్దు. మీకు దండం పెడతాను. నన్నొదిలెయ్యండి. ప్లీజ్, మీ కాళ్లు పట్టుకుంటాను..'' అంటూ రెండు చేతులు ఎత్తి దీనంగా వేడుకున్నది అపర్ణ.

మొదట-సిగ్గుతోను, స్త్రీ సహజమైన బెట్టుతోను ఆమె అలా విముఖత చూపిస్తోందనుకుని, మరింత ముందుకు సాగబోయిన శశికాంత్ ఆమె గొంతులో ధ్వనించిన దీనత్వానికి, నిస్సహాయతకు చలించిపోయాడు.

అతనిలోని ఉత్సాహం, కోరిక ఒక్కసారిగా చప్పగా చల్లారిపోయాయి. చటుక్కున ఆమెనొదిలేసి పక్కమీది నుంచి లేచిపోయాడు.

అపర్ణ-అతను తన నొదిలిందే తడవుగా జారిపోయిన చీరను చకచక చుట్టేసుకుని పక్కమీది నుంచి లేచి మంచం తల వైపు నిల్చుని నేలచూపులు చూస్తూ వుండిపోయింది.

శశికాంత్‌కి తను తొందరపడ్డానేమో ననిపించింది ఓ క్షణం! ఆమె చదువుకున్న పిల్ల. బొత్తిగా అమాయకురాలేం కాదు. ఇరవయ్యేళ్ళ యువతికి స్వతంత్ర భావాలు, సున్నిత

## బొమ్మిడి అచ్చారావు

మైన మనసు, సెన్సిటివ్‌నెస్ ఉండటం సహజం! అందునా కొత్త పెళ్ళి కూతురు. గదిలోకి వచ్చీరాగానే తను అమాంతం ఆమెను వాటేసుకుని తన కోరిక తీర్చుకోవాలనుకోవటం పొరపాటే!

ఆమె గదిలోకి రాకముందు ఆమెతో ఎలా ప్రవర్తించాలో చాలాసార్లు మనసులో రిహార్సల్సు వేసుకున్నాడు.

ఆమెతో మెల్లగా కబుర్లు చెపుతూ ఆమె చిన్ననాటి సంగతులు, చదువుకున్న రోజుల ముచ్చట్లు అడిగి తెలుసుకుని ఆమెతో సరదాగా మాట్లాడుతూ తామిద్దర మధ్య స్నేహవారధి నిర్మించుకోవాలని, ఆమెకు తన దగ్గర కొత్తదనం పోయాక, తనతో స్వేచ్ఛగా మాట్లాడుతూ మానసికంగా దగ్గరయ్యాక, అప్పుడు...అర్ధరాత్రి దాటాక మెల్లగా ఆమెను శృంగారంలోకి దించి, మన్మథసామ్రాజ్యాన్ని ఇరువురు యధేచ్ఛగా ఏలాలని..ఇలా ఎన్నో ఎన్నెన్నో..అనుకున్నాడు.

కాని ఆమె ఎదురుపడగానే ఆమె అందానికి పిచ్చివాడై, ముందుగా అనుకున్నవన్నీ మరచిపోయి, ఆమెలో ఒక్కసారిగా ఐక్యమై పోవాలని తొందరపడ్డాడు. ఆమె మనసు గాయపడి వుంటుంది. ఒక్కసారిగా తను మీద పడగానే ఆమె సెన్సిటివ్‌గా ఫీలై భయంతో సంకోచంతో అభ్యంతరపెట్టి వుంటుంది. ఛ, తను చాలా మొరటుగా ప్రవర్తించాడు. అతనిలో పశ్చాత్తాపం తలెత్తింది.

''అయామ్ సారీ, అపర్ణా! నువ్వంటే నాకు చాలా ఇష్టం. మనసు నాపుకోలేక కాస్త మితిగా ప్రవర్తించాను..రా, ఇలా కూచో..ఏమైనా కబుర్లు చెప్పు..భయపడకు..నువ్వు వద్దన్న పనేదీ చేయను. బిలీవ్ మీ..'' అన్నాడు.

అపర్ణలో అతనిపట్ల ప్రేమానురాగాలు తొణికిసలాడాయి. మంచం మీద ఓ చివరగా సుతారంగా కూచుంది.

''నన్ను నమ్మలేకపోతున్నావు కదూ! ఫ్రీగా కూచో..నన్నో స్నేహితుడిగా భావించి, నీ గురించి నీ స్నేహితుల గురించి, నీ అలవాట్లు అభిరుచులు గురించి-ఏదోకటి మాట్లాడు. మన మధ్య ఇందాకటి పరిస్థితి రానివ్వనని హామీ ఇస్తున్నాను. సరేనా?'' అన్నాడు శశికాంత్-మంచం మధ్యగా మఠం వేసుకుని కూచుంటూ.

ఆమె సన్నగా నవ్వింది. ఆమెలో ఇందాకటి దీనత్వం, నిస్సహాయత స్థానంలో గొప్ప రిలీఫ్ కనిపించిందతనికి. మనసులోనే విస్తుపోయాడు. తొలిరేయి..ఎన్నో కలలతో, కోరికలతో అమ్మాయిలు ఎదురు చూస్తారని, భర్త కౌగిట్లో తొందరగా కర

## A జోక్స

### లవ్ లెటర్

''ఒరేయ్ చింటూ ఈ లెటర్ మీ పెద్దక్కయ్యకిస్తే చాక్లెట్ ఇస్తానురా''

''చాక్లెట్ వద్దులే అంకుల్... ఇదిగో ఈ లెటర్ మీ చిన్న చెల్లికి ఇవ్వండి చాలు''

-చింతలపూడి జయప్రకాష్ నారాయణ్ (కనిగిరి)

★★★

### పొరపాటు

''ఆపవే నీ దొంగవేషాలు! నీకే పాపమూ తెలియకపోతే నీ కొడుకు అచ్చం అయ్యగారిలా ఎందుకున్నాడు?'' పని మనిషి మంగ పక్కనే ఉన్న నాలుగేళ్ల కుర్రాడికేసి చూస్తూ అంది భానుమతి.

''మీరు పొరబడ్డారమ్మా, ఈడు నా చెల్లి కొడుకు. నా కొడుకూ అచ్చం ఇలాగే ఉంటాడుగానీ, ఈడికన్నా ఏడాది పెద్ద''

-నభోమణి (హైదరాబాద్)

★★★

## మంచు మనిషి



దుబాయ్‌లో కనిపించే ఈ మంచు మనిషి-అదే మంచుబొమ్మ ఎడారి ప్రాంత మృగ మరీచిక అని చెప్పుకోవచ్చును. దుబాయ్ ప్రాంతంలో ఎక్కువగా వేడి వుంటుంది. ముఖ్యంగా ఎండాకాలంలో ఇక్కడ తీక్షణమైన వేడి వుంటుంది. వేసవి ఎండలకు ఇక్కడి వారు తాళలేకపోతుంటారు. బయట నడవడం కష్టమే. అయితే ప్రతి ఎండాకాలంలో దుబాయ్‌లో సమ్మర్ సర్‌ప్రైజ్ పేరిట ఒక పథకాన్ని రూపొందిస్తున్నారు. ఈ పథకంలోని అంతర్భాగమే ఈ స్నోమన్. ఇక్కడ ఎండాకాలంలో మంచుతో తయారుచేసిన బొమ్మలను అక్కడక్కడా నిలుపుతారు. ముఖ్యంగా జనం ఎక్కువగా నడిచే ప్రాంతాల్లో నిలుపుతారు. ఈ మంచు బొమ్మలు వచ్చీపోయేవారికి శీతలాన్ని ప్రసాదించి వేసవి తాపం నుండి ఊరట కలిగిస్తాయి. అందుకే ఈ ప్రాంతం వారు ఈ మంచు మనిషిని మరీచిక అని అంటారు. వేసవి తాపానికి ఈ మంచు మనిషి తాను కరిగిపోతూ దారినపోయేవారికి చల్లదనాన్ని ప్రసాదిస్తుంది.

-ఎ.పండరీనాథ్

గిపోయి అనుభవాల్ని అనుభూతుల్ని పంచుకుని, కలబోసుకోవాలని తహతహలాడతారని విన్నాను. కాని ఈ అమ్మాయిలో 'అలాంటి' కోరిక ఏదీ మచ్చుకైనా కన్పించదేం!?

''నాకంటూ చెప్పటానికేమీ లేవు..ఎప్పుడూ స్కూలు, పుస్తకాలు ఆ తర్వాత కాలేజీలో చేరాక తిన్నగా కాలేజికి వెళ్ళి రావటం, ఇంట్లో కూచుని చదువుకోవటం అంతా రొటీన్. ఎవరితోను, చెప్పుకోదగ్గ పరిచయాలు, స్నేహాలు లేవు. ఓవిధంగా ఒంటరిగానే గడిపానని చెప్పాలి..మీరేమైనా చెప్పండి, వింటాను'' అన్నది.

శశికాంత్ తన గురించి, తన అలవాట్లు అభిరుచులు గురించి స్నేహితుల గురించి ఏవేవో చెప్పాడు. తన ఉద్యోగం గురించి తన జీతభత్యాల గురించి, ఎన్ని సంబంధాలు చూసినా తనకెవరూ నచ్చకపోవటం గురించి, మొదటి చూపులోనే ఆమె తన మనసుకు హత్తుకుపోయి, ఆమెను తప్ప ఎవర్నీ చేసుకోనని శపథం చేయటం గురించీ..ఇలా చెప్పుకుపోయాడు.

అప్పటికి సమయం తెల్లవారుఝామున నాలుగ్గంటలయ్యింది. ఆమెతో ఆ మాట, ఈమాట చెపుతూనే ఆమెకు సన్నిహితం కావటానికి పునాదులు వేశాడు. కోరికతో, ఆమె మీది వ్యామోహంతో అతనిలోని మగాడు-మళ్ళీ జూలు విదుల్చుకుని, బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని విజృంభించమని-అతన్ని పురికొల్పాడు.

కాని..అపర్ణ పరిస్థితి వేరుగా వుంది. అతను చెప్పే కబుర్లు వింటూనే మధ్య మధ్య ఆవులిస్తూ నిద్రకొరిగి పోవటానికి ప్రయత్నిస్తోంది.

శశికాంత్ ఆమెను ఒరుసుకు కూచుని చటుక్కున ఆమె ఒళ్లో చేయివేశాడు. అంతవరకు నిద్రమత్తులో జోగుతున్న అపర్ణ చటుక్కున లేచి నిల్చుంది. భయంగా అతని వంక చూసింది.

శశికాంత్ నివ్వెరపోయాడు. ఆమెలో స్పష్టంగా కనిపిస్తున్న వ్యతిరేకత అతని ఉత్సాహాన్ని మరోసారి నీరు కార్చేసింది.

''నన్ను క్షమించండి..నాకు సెక్స్ పట్ల కోరిక లేదు. అదంటే నాకు అసహ్యం'' అన్నది అపర్ణ చల్లగా.

ఆ రెండు మాటలకే అదిరిపడ్డాడతను.

''వ్వాట్?..మరి నన్నెందుకు పెళ్ళి చేసుకున్నావు? నన్నెందుకిలా హింసిస్తున్నావ్? నీకిష్టంలేకపోతే పెళ్ళికి ముందే చెప్పకపోయావా?'' అసహనంగా అన్నాడు శశికాంత్.

''క్షమించండి. పెళ్ళి చూపుల్లో మిమ్మల్ని చూశాక, అంతదాకా పెళ్ళిపట్ల నాకున్న విముఖత పటాపంచలైపోయింది. మిమ్మల్ని మొదటిచూపులోనే ఆరాధించాను. మిమ్మల్ని భర్తగా పొందటం నా అదృష్టంగా భావించాను. అంతదాకా పెళ్ళివద్దని మావాళ్ళతో వాదించిన నేను, వాళ్లు మీ గురించి అడగ్గానే సంతోషంగా అంగీకరించాను. కాని..కాని..నాకు సెక్సంటే ఇష్టం లేదు. మిమ్మల్ని జీవితాంతం సేవించుకుంటాను. మీ పాదాల దగ్గరే సేవకురాలిగా పడివుంటాను. నన్ను మాత్రం బలవంతం చేయకండి..ప్లీజ్! మీ కోరికలు, సరదాలు బయట ఎవరితో తీర్చుకున్నా నాకభ్యంతరం లేదు. నేను మాత్రం ఎప్పటికీ మీ భార్యగా మిమ్మల్ని ఆరాధిస్తూనే వుంటాను.'' ఆమె గొంతులో ధ్వనించిన స్థిరమైన నిర్ణయం అతన్ని అశనిపాతంలా తాకింది.

శశికాంత్ తలరెండు చేతుల్తోను పట్టుకుని అలాగే కూచుండిపోయాడు. అపర్ణ అతనికొక పజిల్‌లా. ఎప్పటికీ అర్థంకాని చిక్కుముడిలా కనిపించింది. తనని భర్తగా మనసా

## పొగడ్తలకు పొంగిపోకండి!

పొగడ్తకు పొంగనివారూ, ఉబ్బితబ్బిబ్బు కానివారూ చాలా అరుదు. ఆడవారయితే మరీ పేరుపడిపోయారీ విషయంలో.

'మీ చీర బాగుంది!' అనో లేదా 'ఈ చీర మీకు బాగా నప్పింది' అనో అన్నారనుకోండి. వారు మిమ్మల్ని చీరతోపాటు పొగుడుతున్నట్టే లెక్క. వీరు కాకా బాపతుకు కాస్త భిన్నమైనవారయితే వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెప్పవచ్చు.

మీ బాస్‌గానీ, కొలీగ్‌గానీ, మీ పక్కింటావిడగానీ పొగిడితే మటుకు పొంగిపోయే ముందు ఒక్కక్షణం వివేకంతో ఆలోచించండి. వారు మీనుంచి ఏమైనా ఆశిస్తున్నారేమో! కొందరికి ఊరికే అలా పొగిడేసే అలవాటుంటుంది. పక్కింటావిడకు ఏ పంచదారో, పప్పో అప్పుగా కావాలేమో ఆయా సందర్భాన్నిబట్టి కాస్తంత సున్నితంగానే 'మీకేదయినా అవసరమా? అర్జంటా?' అనడిగి చూడండి. గాలి తీసేసిన బెలూన్‌లా అయిపోతారు. అనవసరంగా బాకా ఊదడం ఖచ్చితంగా మానేస్తారు.



మీ బాసో, కొలీగో పొగిడాడంటే మిమ్మల్ని బుట్టలో వేయాలనుకుంటున్నారేమో క్షణకాలం ఆలోచించాల్సిందే! అందం దేవుడిచ్చిన వరం. మీ థాంక్స్ ఆ దేవుడికి...వ్యక్తిత్వం మీ సొంత ఆస్తి. వ్యక్తిత్వాన్ని పొగిడితే కాస్తంత పొంగిపోవచ్చు. అయితే బయటపడిపోకుండా బింకంగా వుండాలి.

'ఇది ఆఫీసులో మీ డ్యూటీ కాదేమో సార్' అనండి లేదా 'ఆఫీసులో అందచందాల ప్రసక్తి ఎందుకు సర్. డ్యూటీ ముఖ్యంగానీ' మృదువైన మాటల్లో అయినా ఖచ్చితంగా చెప్పేయండి. మొదటిసారి కనుక ఉబ్బిపోకుండా జాగ్రత్తపడితే ఇక మీ పని నల్లేరు మీద బండి నడకే. లేదంటే ఆ పొంగులో మునిగి ఎక్కడెక్కడో తేలాల్సివస్తుందో అనుభవంలోకి వస్తేగానీ తెలీదు. అంత్య నిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం మేలని ఎప్పుడూ గుర్తుంచుకోవడం మంచిది.

మీ బాస్ లేదా కొలీగ్ మరికాస్త ముందుకెళ్లి 'మా ఆవిడ బొత్తిగా మొద్దు మొఖం. అందం గురించి ఏమాత్రం శ్రద్ధ వుండదు' అన్నారనుకోండి. మీరేదో గొప్పగా ఫీలయి పొంగిపోవద్దు. ఆవిడపై జాలి పడవద్దు. నిబ్బరంగా అనండి. 'మీరామెను సరిగా ప్రోత్సహించరేమో సార్. పిండికొద్దీ రొట్టె అన్నారు. ఆమెను ప్రోత్సహించి మీరామెకు సహకరించి చూడండి. పనిమనిషి, వంట గదిలో ఆధునిక పరికరాలూ అన్నీ అమర్చారా? మీరామెకు బ్యూటీపార్లర్‌కు వెళ్ళమని చెప్పి చూశారా? ఆమె గురించి శ్రద్ధచేసి చూడండి'...లాంటి సలహాలు సమయం సందర్భం చూసి చిన్నగా ఎదురుదాడి చేయండి. వాళ్ళ మొహం మాడి తీరుతుంది. ఈ పద్ధతి పరోక్షంగా కీలెరిగి వాత పెట్టడమే!

పక్కింటాయన మీ ఎదురుగానో, వాళ్ళవిడ ముందో మీ గురించి అస్తమానం 'ఆవిడ చూడు ఉద్యోగం చేస్తూనే ఎన్నెన్ని చక్కబెడ్తుందో, పిల్లల్ని చదివిస్తోంది, ఫీజులు కడుతోంది. వంట చేస్తుంది. అన్నీ చేసి అలుపెరగకుండా నీటుగా ఉంటుందెప్పుడూ' ఇలా పొగుడుతున్నాడనుకోండి.

'తప్పేదు కదండీ మరి. అయినా ఎవరి పని వాళ్ళు చేసుకోవడం ఏం గొప్ప? మావారు అంటూంటారు మీ గురించి ఇంటెడు చాకిరీ మీరే చేస్తారనీ ఓపిగ్గా...'పొరుగింటి పుల్లకూర అంతే' అనేయండి (అది అబద్ధమైనా ఫర్వాలేదు) అలా ఎదుటివారి పొగడ్తలకు అడ్డు కట్ట వేయవచ్చు. వాళ్ళు తిరిగి మనల్ని ప్రతిపనికీ వాడేసుకోకుండా ముందు జాగ్రత్త పడవచ్చు కూడా!

నిజానికి పొగడ్త కంటే తిట్టే ఎంతో మేలు. పొగిడించుకుంటే ఆ సామర్థ్యాన్ని నిలుపుకోవాల్సిన బాధ్యత మనల్ని కట్టిపడేస్తుంది. తిట్టు (పోనీ తెగడ్త అన్నమాట) అయితే ఆవిరిమీద ఉడికిన ఇడ్లీలా ఇట్టే అరిగించేసుకోవచ్చు. ఏదైనా లైట్‌గా తీసుకోండి. అంతేకాదు, మీరు కూడా మీవారినీ, పిల్లల్నీ అవసరం పడో, పడకో ఉత్తుత్తినే ఉబ్బేయడం మానండి. పొగడడం చాలా పెద్ద చీటింగ్. ఎవరినైనా పొగడాల్సివస్తే మాత్రం మాటలకన్నా చేతలే ఎంతో మేలు చేస్తాయి.

'మీరు చేసిన హల్వా అత్యద్భుతం అన్నానోయ్. దెబ్బకి ఉబ్బితబ్బిబ్బయిపోయింది సరళ' అని ఆమె గురించి తేలిగ్గా పరిమళ ముందు అనేసారనుకోండి. ఆమె ముందు మీ వ్యక్తిత్వం తక్షణం అధః పాతాళానికి జారిపోయినట్టే. అంచేత పొగడ్తలను చేయడానికీ, తీసుకోవడానికీ ఎంతో నేర్పు, ఓర్పు, జాగరూకత అవసరం అవుతుంది.

**– నియాజ్ అలి** (హైదరాబాద్)

వాచా కోరుకుంటోంది. కాని భార్యగా సంసార సుఖాన్నివ్వనంటోంది. తనని బయట తిరిగి రమ్మని ప్రోత్సహిస్తోంది. ఏమిటీమెలోని ద్వంద్వ ప్రవృత్తి!? అయితే, ఆమె కేవలం అలంకార ప్రాయమైన భార్య మాత్రమేనా? తను ఎంతగానో కోరుకుంటున్న ఆమె నుంచి తన కోరికలు తీర్చుకునే అవకాశం శాశ్వతంగా లేదా? తనను భర్తగా పొందినందుకామె ఎంతో సంతోషిస్తోంది. సుఖాన్నివ్వలేని ఆమెను భార్యగా పొందినందుకు తను జీవితాన్నే నష్టపోయాడే! ఆమె నుంచి సెక్స్ సుఖాన్నే కాదు, సంతానాన్ని కూడా పొందలేడు తను.

**బోరుగాళ్ళతో అసలు గొడవేంటంటే - వడ వడ వాగి బోరుకొట్టడం కాదు, మిమ్మల్నసలు వినడం మాననివ్వరు.**




అలాంటి భార్య తనకెందుకు? ఎదురుగా నిల్చున్న తన ధర్మపత్ని తనకేమీ కాని ఓ పరాయి ఆడదానిలా, తనమీద ఏదో జన్మాంతర కసి తీర్చుకోవటానికి తన భార్యగా తన జీవితంలో ప్రవేశించినట్టుగా తోచిందతనికి.

మౌనంగా లేచి దిండు తీసుకుని నేలమీద వేసుకుని నడుము వాల్చాడు.

''మీరిలా మంచం మీద పడుకోండి. నేను చాపవేసుకుని నేలమీద పడుకుంటాను'' అన్నది అపర్ణ నొచ్చుకుంటూ.

శశికాంత్ మాట్లాడలేదు.

అపర్ణరెండు నిమిషాలు మౌనంగా అతన్నే చూసి, మరో దిండు తీసుకుని నేలమీద వేసుకుని పడుకొంది. క్షణాల్లో ఆమెకు నిద్రపట్టేసింది.

★★★

ఆ మూడు రోజులు నిస్సారంగా ఏ విశేషం లేకుండా వేదనగా భారంగా గడిచాయి శశికాంత్‌కి. మరో వారం రోజులు సెలవు ఉన్నా కేన్సిల్ చేసుకుని ఉద్యోగంలో జాయిన్ కావటానికి బయల్దేరాడు. తనూ వస్తానని అడిగిన అపర్ణను వారించాడు. అతన్ని ఆపాలని ప్రయత్నించిన అత్తమామలను సున్నితంగా తిరస్కరించి వెళ్ళిపోయాడు.

అయితే అపర్ణ అక్క ప్రశాంతి ఏదో జరిగిందని కనిపెట్టేసింది. ఒంటరిగా చెల్లెల్ని దొరకబుచ్చుకుని నిలదీసింది. అపర్ణఏదో చెప్పి తప్పించుకోబోయి ఇక సాధ్యం కాక అక్కఒడిలో తలపెట్టుకుని ఏడ్చేసింది.

ప్రశాంతి కంగారుపడిపోయింది. ''ఏం జరిగిందో నాకు చెప్పు. అతను మంచి వాడు కాదా? శాడిస్టా? నిన్ను హింసించాడా?'' ఇంకా ఏదో అడగబోతున్న అక్క నోరు చేత్తో మూసేసింది.

''ఆయన దేవుడిలాంటి వారక్కా! ఆయన ఎంతో ప్రేమగా ఆర్తిగా నన్ను దగ్గరకు తీసుకున్నప్పుడల్లా నేనే దూరంగా తోసేసే దాన్ని. ఆయన కోరికను కాలదన్నాను. నాకు..నాకు సెక్సంటే భయం, అసహ్యం... అంతకన్నా చెప్పలేను'' అన్నది అపర్ణ.

ప్రశాంతి చెల్లెలి వీపు మృదువుగా నిమిరి, ''ఎంత పొరపాటు చేశావమ్మా! భర్త లాలనలో ప్రేమలో కరిగిపోవలసిన ఈ సమయంలో, హాయిగా ఆనందాన్ని పంచుకుని నీవు సుఖపడి అతన్ని సుఖపెట్టవలసిన ఈ తరుణంలో, అతని మనసు గాయపరచి, అతని కోరికను నిర్దాక్షిణ్యంగా కాలరాచి వెళ్ళగొట్టావు. అతని మనసు విరిగిపోయి శాశ్వతంగా నీకు దూరమైపోతే...!?''

అని అంటుండగానే అపర్ణ వారించి ''అంత మాటనకు అక్కా! నేను భరించలేను. ఆయన ఎప్పటికీ నావారే! ఆయన లేని జీవితం వ్యర్థం!'' అన్నది బాధగా.


చర్మ సంరక్షణ కొరకు
నొప్పుల నివారణ కొరకు
ఉపశమనం కలిగించే ప్రకృతిసిద్ధమైన ఒకే ఆయిల్

**Franch OIL NH***

Ayurvedic Proprietary Medicine




**గుణపడుట**

గుణపడుట అనేది మనసు మరియు ఆత్మ యొక్క సహకారంతో శరీరంలో ఏర్పడే దైవదత్త ప్రకృతిసిద్ధ కార్యం.

**Franch Oil NH*** చర్మ సంరక్షణ కొరకు, నొప్పుల నివారణ కొరకు అనేక కోణముల నుండి పరీక్షించి తయారుచేయబడిన అత్యంత ప్రభావవంతమైన ప్రకృతిసిద్ధమైన ఒకే ఆయిల్. క్రింద చూపించబడిన అనేక రకముల బాధల నివారణ కొరకు ఇది ఉపయోగపడుతూ, ఉత్తమ ఫలితాలు అందిస్తుందని స్పష్టంగా నిరూపించబడినది.

**Franch Oil NH*** క్రింది చూపించబడిన సమస్యలకు సర్వశ్రేష్ఠ ప్రకృతిసిద్ధ విధానంలో ఉపసమనం కలిగిస్తుంది. • క్రీడాకారుల పాదముల పుండ్లు • ముఖ క్షవర సమయంలో ఏర్పడే చర్మపు మంట మరియు చర్మం మొరటుబారుట • కాలిన గాయాలు • పిల్ల కొరకు చర్మతైలం • చలి వలన ఏర్పడే ఇబ్బందులు (చర్మపు పగుళ్ళు) • కాళ్ళ ఆణి కాయలు • పైత్యపు పగుళ్ళు • కనుబొమ్మలు అందంగా ఉండుటకు • శరీరంలో ఏర్పడే బయట పుండ్లు, గాయాలు, చర్మం కొట్టుకుపోవుట • ముఖము మిలమిల మెరిసేందుకు (ముఖ సౌందర్యం) • హైపర్‌కెరాటోసిస్ (వంశ పారంపర్య చర్మ వ్యాధులు) • సానిటరీ న్యాప్‌కిన్లు ఉపయోగించుట వలన ఏర్పడే బాధల నివారణకు • దురదలు, గోకుడు పుండ్లు, చర్మ అలర్జీలు • పెదాల పగుళ్ళు • మాస బహిష్టు సమయంలో ఏర్పడే కడుపు నొప్పి • గోళ్ళ అందం, దృఢత్వం కొరకు • పిల్లల బొడ్డు పుండ్లు • మొటిమలు, నల్ల మచ్చలు • అన్ని రకముల చర్మ సమస్యలు • ప్రసవ సమయంలో స్త్రీల కడుపుపై ఏర్పడే మడతలు • కీళ్ళ నొప్పులు, అన్ని రకాల బెణుకు నొప్పుల కొరకు.

NH* = NATURAL HEALING

**సిద్ధ వైద్యంలో పార్శ్వ బాధలులేని**

**Franch**

Neutro Sliem




**శరీర బరువును** తగ్గిస్తుంది.

**ఊబిన కండను** కరిగిస్తుంది.

సిద్ధ వైద్యులు **డాక్టర్ జమునా** వారి ప్రత్యేకమైన ఉత్పత్తి.

**HERBAL WEIGHT CONTROL CAPSULE**


Marketed by : SPS FRANCH CASTOR PRODUCT LIMITED, Kumaran Complex, 255/Z, Kilpauk Garden Road, Kilpauk, Chennai-600 010. FAX : 91 - 44 - 6444370.

''నిజంగా శశికాంత్ చాలా మంచి కుర్రాడు కాబట్టే ఇంత జరిగినా మౌనంగా వెళ్ళిపోయాడు. అయినా కట్టుకున్నవాడిని సుఖపెట్టలేని జీవితం వ్యర్థం'' అన్నది ప్రశాంతి.

''అంత నిష్టూరంగా మాట్లాడకే అక్కా! ఏ కారణం లేకుండా నేనిలా ప్రవర్తిస్తానా?'' అన్నది అపర్ణ నోరుజారి.

ప్రశాంతి వెంటనే, ''కమాన్, ఆ కారణమేమిటో చెప్పు...'' అన్నది. అపర్ణ సంకోచంగా చూసింది.

''ఇది నీ జీవిత సమస్య. అదెంత రహస్యమైనదైనా సరే ఆ కారణం నాకు చెప్పి తీరాలి. నీ సంసారం ముక్కలు చేసిన ఆ కారణమేమిటి?'' రెట్టించింది ప్రశాంతి.



అపర్ణ నోరు విప్పింది.

''అక్కా..మొన్న వేసవి సెలవులకు మీ పూరొచ్చానుకదా.. ఓ రాత్రప్పుడు ఎందుకో నిద్ర నుంచి చటుక్కున మెలకువ వచ్చింది. మీ పడగ్గదిలోంచి ఏవో మాటలు, నీ ఏడుపు వినిపించాయి. చూడకూదనుకుంటూనే మీగది కిటికీలోంచి ఆసక్తిగా చూశాను. అక్కడి దృశ్యం నన్ను సిగ్గుతో జుగుప్సతో తలవంచుకునేట్లు చేసింది. బావ నిన్ను బలాత్కరిస్తున్నాడు. నువ్వెందుకో వద్దని ఎంతగానో బతిమాలుతున్నావు. అయినా బావ వినటం లేదు. నువ్వు ఏడుస్తున్నా బాధతో గింగిరాలు తిరిగిపోతున్నా అతను పశుబలంతో నిన్ను ఆక్రమించుకుని..ఇక ఆ దృశ్యం చూడలేక వచ్చిపడుకున్నాను. ఆదృశ్యం నాలో ఎంత జుగుప్సను అసహ్యాన్ని కలిగించిందంటే, మొత్తం మగజాతిమీదే అసహ్యం పుట్టింది. ఎప్పటికీ పెళ్ళి చేసుకోకుండా బ్రహ్మచారిణిగానే వుండిపోవాలని, మగవాడి పశుత్వానికి కామవాంఛకు నేనో సమిధను కాకూడదని, ఆనాడే గాఢంగా నిర్ణయించుకున్నాను. అందుకే ఎన్ని సంబంధాలు వచ్చినా పెళ్ళి చేసుకోనని భీష్మించు క్కూచున్నాను. చివరికి అమ్మ చస్తానని బెదిరించి నన్నీ పెళ్ళి చూపులకు కూచోబెట్టింది. అయితే మొదటి చూపులోనే నన్నాయన ఆకర్షించారు. ఆయన్ని భర్తగా పొందాలని నా మనసు ఆరాటపడింది. అందుకే ఈ పెళ్ళి కంగీకరించాను. నా మనసు నర్పించుకున్నానుగాని తనువు నప్పగించలేకపోయాను'' ఊపిరి తీసుకోవటానికన్నట్టు ఆగింది అపర్ణ.

ఒక్కసారిగా కడుపు పట్టుకుని మరీ మరీ విరగబడి నవ్వింది ప్రశాంతి. తెల్లబోయి అక్క వంక చూసింది అపర్ణ.

నవ్వటం ఆపి చెప్పింది ప్రశాంతి.

''ఎంత పిచ్చిదానివే తల్లీ! ఆ రాత్రి నువ్వు చూసింది కేవలం మేం ఇద్దరం సరదాగా ఆడుకున్న ఓ శృంగార ఆట! ఆయన వెరైటీ పురుషుడు. ఎప్పుడూ ఒకేలా పక్కమీద గడపటం ఆయనకు నచ్చదు. తను బలవంతం చేస్తున్నట్టు నటిస్తే నేను ఇష్టంలేనట్టు వ్యతిరేకిస్తూ చివరకు లొంగిపోయినట్టు నటించాలని, అందులో మంచి థ్రిల్ వుంటుందని నాకు నచ్చచెప్పి ఆరాత్రి అలా నటించాం ఇద్దరం..అయితే అయిందిగాని, చాలా థ్రిల్ కనిపించింది నాక్కూడా! పిచ్చి పిల్లవు, నువ్వు కాస్తా ఆ దృశ్యం చూడటం, మనసులో ఏవేవో నిర్ణయాలు తీసుకోవటం-గొప్పసంగతి! ఇంకెప్పుడూ పరాయివాళ్ళ పడగ్గదిలోకి తొంగి చూడకు!''

''ఇదంతా నిజమా అక్కా!?'' అపర్ణ మనసులో అంతవరకు ముసిరిన మేఘాలు చెల్లాచెదురైపోయి, ముఖంలో గొప్ప రిలీఫ్, కనిపించింది.

''నీతో అబద్ధం చెప్తానటే పిచ్చిపిల్లా! అందులోనూ ఇలాంటి పరిస్థితుల్లో..వెళ్ళు, బట్టలు సర్దుకో! నిన్ను మీవారింట దించమని నాన్నతో చెప్తాను'' తొందర చేసింది ప్రశాంతి.

''కాని, ఆయనకు నా మొహమెలా చూపించను? తీరా వెళ్ళినా నన్నాదరిస్తారా?'' సంశయంగా అడిగింది అపర్ణ.

''తప్పకుండా ఆదరిస్తాడు. ఆ అబ్బాయి చాలా బుద్ధిమంతుడు, మంచివాడూను. నీ జీవితాన్ని స్వర్గమయం చేసుకో, వెళ్ళు!..'' చెల్లెలి భుజం తట్టి చెప్పింది ప్రశాంతి.

★★★

సాయంత్రం తన గదికి తిరిగొచ్చిన శశికాంత్ ఇంటిగలవారింట్లో తన కోసం ఎదురుచూస్తున్న భార్యను, మామగార్ని చూసి ఉదాసీనంగా ఉండిపోయాడు.

''నాకు అర్జంటు పని వుంది, వస్తాను బాబూ!'' అంటూ శశికాంత్ వారిస్తున్నా వినకుండా, తిరుగు ప్రయాణమై వెళ్ళిపోయాడు అపర్ణ తండ్రి.

శశికాంత్ గది తాళం తీసి లోనికడుగు పెట్టాడు. అతని వెనుకనే లోనికి వచ్చి తలుపుగడియపెట్టి సుడిగాలిలా భర్తను అల్లుకుపోయింది అపర్ణ.

ఆనందంతోను, ఆశ్చర్యంతోను ఉక్కిరిబిక్కిరైపోయాడు శశికాంత్.

''ఏయ్..ఏమిటిది?'' అంటున్న అతని పెదాల్ని తన పెదాల్తో బలంగా బంధించి అతనికి ఊపిరితిరగనివ్వలేదు అపర్ణ.

శశికాంత్ బట్టలు కూడా మార్చుకోకుండా అపర్ణను పొదివి పట్టుకుని అలాగే మంచం మీద వాలిపోయాడు.

ఉద్రేకంతో చెలియలికట్ట దాటిపోయిన ఆవేశం ఆ భార్యాభర్తల తొలి సంగమానికి నీరాజనాలర్పించింది. సుఖానుభూతి ఆమె శరీరంలోని అణువణువునా పాకి ఆమె స్త్రీత్వాన్ని ధన్యం చేసిన ఆ క్షణాలు ఎంత విలువైనవో ఆమెకు మొదటిసారిగా తెలిసివచ్చింది.


''నీకు సెక్సంటే ఇష్టం లేదుగా! మరి ఇదేంటి? మగాడ్ని, నన్నే అదరగొట్టేశావ్..'' అంటూ భార్య చెవిలో గుసగుసలాడుతున్న శశికాంత్ వంక ఆరాధనగా మురిపెంగా చూస్తూ తన ఎర్రటి పెదాలతో సమాధానం చెప్పింది అపర్ణ.

★★★

చెల్లెలి కాపురం నిలబెట్టడం కోసం చిన్న అబద్ధమాడిన ప్రశాంతి-తన భర్త ఓ పెద్ద శాడిస్టనీ, తనని ప్రతిరాత్రి హింసించి ఆనందించటం అతని నిత్యకృత్యమనీ, అతని పశుత్వానికి, తనుబలైపోతున్నానన్న నిజాన్ని-చెల్లెలికి ఎన్నటికీ తెలియకుండా జాగ్రత్తపడింది.

★

# దేశభక్తికి ప్రతీక ఈ శునకం



అసలు శునకాన్ని స్వామి భక్తికి మారుపేరు అని అంటారు. విశ్వాసానికి ప్రతీక అంటారు. కుక్కలు స్వామి భక్తికే కాదు, దేశభక్తికి కూడా ప్రతీకలంటారు. అందుకే పెంపుడు జంతువుల్లో కుక్కలకు ప్రథమస్థానం వుంది.

అంతేకాదు, కుక్కల్లో గొప్ప అతీంద్రియ శక్తులున్నాయి. పోలీస్ గూఢచారి విభాగంలో కుక్కల సహాయం ఎంతగానో తీసుకుంటున్నట్టు మనకు తెలుసు. ఈమధ్య అమెరికాలో ఒక డాగ్‌షో ఏర్పాటుచేయబడింది. ఈ షోలో ఎన్నోరకాల కుక్కల్ని ప్రదర్శనకు పెట్టారు. ఈ కార్యక్రమంలోనే ఒక ఫ్యాషన్ షోను కూడా ఏర్పాటుచేశారు.

ఇందులో ఒక కుక్క అమెరికా జెండాను పోదిగిన టైని ఎంచక్కా తన మెడచుట్టూ చుట్టుకుంది. ఈ కుక్క ఈ జెండా టైని కట్టుకోడానికి ఎంతో ఇష్టపడిందిట. వచ్చేవారందరికీ ఈ టైజండాను చూపిస్తూ ఈ శునకం దేశభక్తిని ప్రదర్శించుకున్నది. ప్రతి మానవుడిలో ఇలాంటి దేశభక్తి వుంటేనా!

-ఎ.పి.